Regd No.
H NL. 18
సంపుటి: 55
సంచిక: 31

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

3-8-84
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.

# దగ్గరలో పార్లమెంటు ఎన్నికలు?

పార్లమెంటు ఎన్నికలు ముందుగా వస్తాయని ఇప్పటివరకు ఊహాగానాలు జరుగుతున్నాయి. ఇందిరాగాంధీ వేసవిలో తేల్చివేస్తుందని కాంగ్రెసేతర పార్టీలవారి భయం. ఐదేళ్ళ పూర్తికాలముంటే జనవరిలో వస్తాయి కొన్నాళ్లు; అసలు ఎన్నికలనే ప్రస్తుతానికి జరపకపోవచ్చునని మరి కొన్నాళ్ల ఊహాగానాలు సాగిస్తున్నారు. అనుకున్న దానికంటే ఎన్నికలు ముందే జరుగుతుందంటేనైనా ఎదమొగం పెడ మొగంగా వున్న ప్రతిపక్షాలు సంఘటితం కావచ్చునని ఆ నాయకుల ఆశ; ఆ పాటలో ఐక్యతకు ప్రయత్నించారు; అనుకున్న ఫలితం లభించలేదు. అర్యాత్ తరహా పొందికు రాష్ట్రంగాన్ని సవరించేవరకు ప్రధాని ఎన్నికలు జరపదని ఒక వివాదం లేవదీశారు; అయితే దీని యూదిప్రాయ ప్రతిపక్షాలు చేతులుకలుప కానుని వారి అభిప్రాయం. సమావేశం తర్వాత సమావేశం జరగడంతప్ప, ప్రతిపక్షాలు ఏకపక్ష్య ఒకదూరనేరవలసితం లేదు. ఆంధ్రముఖ్యమంత్రి ఒకగొప్పపరిష్కారమార్గాన్ని సూచించారు. ఏ పార్టీకి ఎక్కడ బలముందో అక్కడ ఆ పార్టీ అభ్యర్థులను పెట్టుకునేటట్లు ఒక రాజీ మార్గాన్ని సూచించారు రామారావు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో ఇతరపార్టీలు వాటా కోరకుండా ఒక మంచి పన్నాగం పన్నారన్నమాట. ప్రతిపక్షనాయకులు ఎంత తంటాలుపడ్డా, జనతాప్రయోగాన్ని మరచిపోని ప్రజలుమాత్రం వీళ్ళ ఐక్యం కాగలరనీ నమ్మడంలేదు; వీరి ఐక్యత కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాగలదనీ విశ్వసించడంలేదు, దేశ నాయకత్వానికి ప్రస్తుతానికి ఇందిరాగాంధీతప్ప మరొక నాయకుడు లేరని రాజకీయ పరిజ్ఞానమున్న ప్రతిఒక్కరి గుడ్డినమ్మకం;

ఆవిషయం పోనివ్వండి; పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఇక ఊహాగానాలు అవసరమున్నట్లులేదు. ఎన్నికలు ముందే జరుగుతాయో లేక నిర్ణీతకాలానికి జరుగుతాయో ఖచ్చితంగా చెప్పలేము కాని, ఎన్నికలు దగ్గరపడ్డాయని మాత్రం నిస్సందేహంగా చెప్పవచ్చు. మొన్న ప్రధాని ఇందిరాగాంధీ మెదక్‌కు వచ్చి తెలుగుదేశంప్రభుత్వంమీద మొట్టమొదటిసారిగా దాడిజరపడంతోనే రాజకీయుల్లో ఎన్నికలు దగ్గరపడుతున్నాయని వూహించారు. దేశవ్యాప్తంగా టి. వి. రిలేస్టేషన్ల

—కొరవ 12 వ పేజీలో

# ఇంటెలిజెన్స్ శాఖ ఘోరంగా విఫలమైంది!

(మా హైదరాబాదు విలేఖరి)

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు లేకపోవడంతో హైదరాబాద్ పాత నగరంలో జరుగుతున్న మతకల్లోలాలను అణచివేసే విషయంలో రాష్ట్రమంత్రులు నిస్సహాయులైపోయారు. ఫలితంగా పాతనగరంలో మతకల్లోలాలు విజృంభించి కొత్తనగరానికి, తెలంగాణాలోని

## ముఖ్యమంత్రి అమెరికా వెళ్లడంతో మంత్రివర్గం నిస్సహాయమై పోయింది!

మరికొన్ని పట్టణాలకు వ్యాపించాయి. 8 రోజులుగా పాతనగరం కర్ఫ్యూలో మగ్గుతోంది. ఇప్పటికి 12మంది మరణించారు. వందమందికిపైగా గాయపడ్డారు.

ముఖ్యమంత్రి అమెరికా వెళుతూ కీలకమైన శాంతిభద్రతల శాఖను ఏ మంత్రికి అప్పగించకపోవడం ఇంత విపత్తు రావడానికి కారణమని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. పైగా రామారావు విధానసంబంధమైన నిర్ణయాలేవీ తీసుకోకూడదని ముఖ్యమంత్రి ఆదేశించారు. అందువల్ల మంత్రులెవరు ఈ విషయం పట్టించుకోలేకపోతున్నారు. ఆర్థికమంత్రిఅయిన నాదెళ్ల భాస్కరరావు మాత్రం కర్ఫ్యూప్రాంతాలలో తరచుపర్యటిస్తున్నాడుకాని ఆయన పోలీసులకు ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేకపోతున్నారు. ఫలితంగా పాతనగరంలో మతకల్లోలాల విషయంలో అధికారులే తమకు తోచిన చర్యలను తీసుకుంటున్నారు అందువల్ల పరిస్థితిని అదుపుచేయడంలో వారు ఘోరంగా విఫలమయ్యారని రాజకీయ వర్గాలవారు అంటున్నారు. ఇటువంటి విపత్తువస్తే ఇంతకుముందు మంత్రివర్గ సమావేశం జరిపి పరిస్థితిని సమీక్షించి తగునిర్ణయాలు తీసుకునేవారు. ముఖ్యమంత్రి ఆదేశంవల్ల మంత్రివర్గ సమావేశం జరగడంలేదు.

ముఖ్యంగా గత శుక్రవారంనాడు కర్ఫ్యూ ఎత్తివేసి పోలీసులు పెద్ద పొరపాటు చేశారని అందరు భావిస్తున్నారు. శుక్రవారంనాడు ఒకవర్గంవారు ప్రార్థన చేసేదినం, ఆరోజు చార్మినార్ దగ్గర ఒక వర్గంవారు తమ ప్రార్థనాస్థలంలో ప్రార్థన ముగించుకొని రోడ్డుకొచ్చినతక్షణం మరొక వర్గంవారిపైదాడిచేసి నలుగురిని చంపారు. మరెందరినో గాయపరిచారు. ఇందుకు సంబంధించి ముందే హెచ్చరిక చేయడంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్‌శాఖ ఘోరంగా విఫలమయినట్లు తెలుస్తున్నది. హైదరాబాద్ నగరంలో బోనాలపండుగ అతిముఖ్యమైనది. ఇటువంటిపండుగసందర్భంలో వూరేగింపుగావెళ్ళి ఘటాలను నిమజ్జనంచేస్తారు. అందువల్ల గొడవ జరగడానికి ఆస్కారంవుందని గ్రహించకుండా పోలీసులు తగినజాగ్రత్తలు తీసుకోలేదని అంటున్నారు అసలు

—కొరవ 12 వ పేజీలో

త్వరపడండి ! అలస్యం చేయవద్దు !!

నెల్లూరులో ఇండ్లప్లాట్ల స్కీములో చేరండి

రు. 250 లకే ప్రథమ డ్రాలో పొందండి

- ○ స్కీము 62 నెలలు.
- ○ ప్రతి నెల 250 రూపాయలు చెల్లించవలెను.
- ○ సభ్యుల సంఖ్య 360.
- ○ ప్లాటు విస్తీర్ణము 33 1/3 అంకణములు.
- ○ ప్లాట్లు నెల్లూరు మునిసిపల్ పరిధిలో వేదాయపాళెం రైల్వేగేటుకు తూర్పునవున్నవి.
- • 61 మంది స్కీములో విజేతలు అగుదురు.

ప్రతి నెల డ్రాలో ఇంటిప్లాటు లేదనే కొరత తీర్చుకోవచ్చు. మీరు ఏ ప్రాంతంలోవున్నా నెల్లూరులో ఇల్లు కట్టుకొనవచ్చు. రోడ్లు, మంచినీరు, దేవాలయము, స్కూలు, పార్కు వగైరాల ఏర్పాటు. విద్యుత్ వసతి, టౌనుబస్సు సౌకర్యంకలదు. ప్రథమ డ్రాతేది త్వరలో ప్రకటించబడును. కొద్దిప్లాట్లుమాత్రమే వున్నవి.

పూర్తి వివరాలకు: ఫోన్స్ : 4763, 4878, 4258

ద్వారక రియల్ ఎస్టేట్
15/504 ఆర్. ఆర్. స్ట్రీట్ (పూర్ణాలాడ్జి ప్రక్కన) నెల్లూరు-1

కామాక్షి ఎంటర్‌ప్రైజెస్, ఆత్మకూరు, బి. అబ్రహాం సర్వేయర్, ట్రంకురోడ్, నెల్లూరు అనువారలతో సంప్రదించండి.

గమనిక: ఆదివారం 5-8-84 తేది మా ఎస్టేటులో ఇండ్లప్లాట్లు చూపుటకు [illegible] చేయబడినది. ఉదయం 9-30 గం. నుండి సాయంత్రం 5 గంటల వరకు స్కీములో చేరుటకు ఉత్సాహవంతులు మా ఆఫీసువద్దకు రావచ్చును.

ఆటోమాటిక్ జెరాక్స్
అతితక్కువ ఖర్చుతో మీకు అవసరమైన సైజులో సర్టిఫికేట్లు, మార్కుల లిస్టులు, దస్తావేజులు, డిగ్రీలు నిముషమునకు 20 కాపీల స్పీడుతో వెంటనే అందించగలం.
ఆటో జెరాక్స్
రాధాథియేటరు ఎదురు- నెల్లూరు
గ్రామ్స్: జెరాక్స్ ఫోన్స్: 3648

శ్రావణ మాసమునకు
ఆర్గండి, కోట, లేపాక్షి, చందేరి, జరీ కారిస్ వచ్చియున్నవి.
మఫత్‌లాల్ షో రూమ్
ట్రంకురోడ్డు - నెల్లూరు

# మండలాల ఏర్పాటులో పెద్దమార్పు!

మండలాల ఏర్పాటుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జూలై 30 తేదీ జారీ అయింది. అధికారులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధుల కోసం జిల్లా కలెక్టరు ప్రాథమికంగా తెలిపిన వివరాల ఆధారంగా అభ్యంతరాలు స్వీకరించారు. ఆ తర్వాత అభ్యంతరాలు పరిశీలించిన తర్వాత మ. జిల్లాకు సంబంధించి మండలాల ఏర్పాటులో కలెక్టరు మూడు నాల్గు కొన్ని పెద్దమార్పులే జరిగాయి. కలెక్టరు మార్పించిన మండలాల వివరాలు మే 11 తేదీ సంచికలో ప్రచురించాము; ఇప్పుడు గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం తుది జాబితా ఇస్తున్నాము. వాటిలో జరిగిన మార్పులు, వాటిపై వ్యాఖ్యల పైవారం ముద్రించుకుంటాం. మండలాల్లో జరగాల్సిన మార్పులను గూర్చి పాఠకులు తమ అభిప్రాయాలను రాయవలసిందిగా కోరుతున్నాము.

## నెల్లూరు తాలూకా

**నెల్లూరు**

గొల్లకందుకూరు, వక్ష పురం, వెల్లంటి కండమూరు, తిప్పబూరు, పొదలకూరు, ములుమూడి, దేవర పాళెం, ఓగురుపాడు, అంబాపురం, అక్కచెరువుపాడు, మన్నవరప్పాడు, మొగళ్ళపాళెం, మద్దెలపాడు, అముడర్ల దొంతలి, బుజబుజనెల్లూరు, కనుపర్తి పాడు, పెనుబర్తి, కల్లూరిపల్లి, కాకుపల్లి ఎల్-1 ఎల్-2, చింతారెడ్డిపాళెం, పెద చెరుకూరు, అల్లీపురం, పొట్టేపాళెం, గుండ్ల పాళెం, వావిలేటిపాడు నెల్లూరు-1, 2 మునిసిపాలిటి, వేదాయపాళెం, వరాల పల్లి, కొండాయపాళెం.

—కొరవ 11 వ పేజీలో

### పోయినవి—వచ్చినవి

కలెక్టరు సూచించిన మండలాల్లో కొం గిలపబడినవి, కొత్తగా చేర్పబడినవి ఇవి—

గూడూరు తాలూకాలో తిక్కవరం పోయింది; చిల్లకూరు వచ్చింది. వాకాడు తాలూకాలో మల్లాం బదులు చిట్టమూరు; వెంకటగిరి తాలూకాలో మేనకూరు, జయంపురోయి, బాలాయపల్లె అక్కమేని పాడు వచ్చాయి.

## ఇవీ కొత్త మండలాలు

తాలూకా వారీగా మండలాలు ఇవి—

నెల్లూరు తాలూకా: నెల్లూరు, వెంకటాచలం, ముత్తుకూరు

కోవూరు తాలూకా: కోవూరు, కొడవలూరు, విడవలూరు, దగదర్తి, అల్లూరు బుచ్చి, సంగం

బుచ్చిరెడ్డిపాళెం... ఇందుకూరుపేట తాలూకా: ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు

గూడూరు తాలూకా: గూడూరు, మనుబోలు, చిల్లకూరు

వాకాడు తాలూకా: వాకాడు, కోట, చిట్టమూరు

నాయుడుపేట తాలూకా: నాయుడుపేట, పెళ్ళకూరు

వెంకటగిరి తాలూకా: వెంకటగిరి, బాలాయపల్లె, అక్కమేనిపాడు, డక్కిలి

సూళ్ళూరుపేట: సూళ్ళూరుపేట, దొరవారి సత్రం, తడ

రాపూరు: రాపూరు, సైదాపురం

పొదలకూరు: పొదలకూరు, చేజెర్ల, కలువాయి

ఆత్మకూరు: ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం

ఉదయగిరి: ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు.

వింజమూరు: వింజమూరు, కలిగిరి, కొండాపురం

కావలి: కావలి, జలదంకి, బోగోలు

తేయాలి. అంటే ఆగస్టు 29 తేదీదాకా ఉంది గడువు తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడం. మార్పులు చేర్పులు అవసరమైతే చేయడం జరుగుతుంది; అక్టోబరు 1 వ తేదీ నాటికి అంటే గాంధీ జయంతి సందర్భంగా మండలాలకి కమలం 46. ఆ సంఖ్యయితే మూడలేదగానీ మండలాలు మారిపోయాయి. ఈ మార్పులు అన్నీ కొన్ని తాలూకాల్లోనే జరగడం గమనించదగిన విశేషం.

కలెక్టరు మార్పించిన మండలాల వాటికి సంబంధించిన ప్రాంతాలు వగైరా వివ



గాయత్రీ యాగంలో లక్ష్మీపూజ చేస్తున్న భక్తజనం

# యజ్ఞం నిర్విఘ్నంగా సాగింది!

కలిసివచ దీక్షగా సాగిన కోటి గాయత్రీ యాగం ఆగస్టు 3 తేదీతో పరిసమాప్తి అయింది. నెల్లూరులో అప్పుడప్పుడు చిన్నచిన్న యాగాలు జపాలు జరుగుతుండేవేకానీ. ఇంత పెద్ద ఎత్తున, ఇంత వ్యయ ప్రయాసలతో యాగం జరగడం ఇదే ప్రథమం. అమలాపురం తాలూకా విశ్వేశ్వరాయపురం వాసి శ్రీ యనమండ్ర వేణుగోపాల శాస్త్రి ఎవరి ఆహ్వానం మీదనో ఏప్రిల్ 22 న నెల్లూరులో యాగం నిర్వహించాలని వచ్చారట. వచ్చే ఆ ఆహ్వానించినవారు ఏ కారణాన్నో వెనుదీశారట. అప్పటికే శాస్త్రిగారు ముహూర్తం నిర్ణయించేశారట, ముహూర్తం పెట్టిన తర్వాత విరమించుకోవడం 'అరిష్టం' అని; ఏమైనాసరే, యజ్ఞం నిర్విఘ్నంగా జరిపితీరాలనే పట్టుదలతో శాస్త్రిగారు పూనుకొన్నారట.

అట్లా ఒంటరిగా, నిస్సహాయంగా, ఏప్రెల్ 22 తేదీన కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో చిన్న పూరిపాక వేసుకొని యాగం ఆరంభించారు శాస్త్రిగారు. ఆయనతోడు ఆయన ధర్మపత్నీ, దాన శ్రీ చిర్రావూరు శ్రీరామచంద్రమూర్తి, కొంతమంది ఋత్విక్కులు, వారం పదిరోజుల వారు స్వయంగా యాగం నిర్వహించినట్లున్నారు. ఇంతలో బ్రాహ్మణసంఘ ముఖ్యులు కొందరు, మరికొందరు భక్తులు చేదోడయ్యారు. క్రమక్రమంగా యాగం అనోటా అనోటా ప్రాకిపోయి, జనాన్ని ఆకర్షించడం మొదలు పెట్టింది. వదుంతో ప్రారంభమై వందలకు, వందలనుంచి వేలకు పెరిగిపోయింది, బ్యాంకు ఆవరణం రామమందిరం అయిపోయింది. ఉదయం 7-30 గంటలనుంచి అర్ధరాత్రిదాకా నిర్విరామంగా హోమాలు, జపాలు, వ్రతాలు, పూజలు సాగాయి. జనం విశేషంగా వేలంవెర్రిగా రావడం మొదలు పెట్టారు 'భక్తిరసం తెప్పలుగా పారె'నమే కాదు; 'బ్రెయిన్‌సెంటర్ దేవాలయంగా మారిందా' అనిపించినట్లుగాకూడా ఉంది వాతావరణం.

మొదటి రెండుమూడువారాలు దట్టపు కొండెం కసాలాగానే ఉండినట్టుంది; కానీ రామరామా యజ్ఞప్రాంగణం కళకళలాడడమేకాదు, గంగరంగారదమూ మొదలైంది. రోజులు గడిచేకొద్దీ జనాకర్షణతోపాటు ధనాకర్షణకూడా బాగానే ఉండింది. విరాళాలు అయాచితంగానే పేరాళంగా వచ్చినట్లున్నాయి. మహా

— కొరవ 8 వ పేజీలో


BRUCE LEE



నెల్లూరు శ్రీ లీలామహల్ (ఏ. సి.) లో

4-8-84 నుండి

ఉదయం ఆటతో ప్రారంభం

బ్రూస్‌లీ నటించిన

ది బిగ్ బాస్

(స్కోప్ అండ్ కలర్)

THE BIG BOSS

మ. 12 గం. ఆట

రా రా జు



SECURITY TO THE FEMALE WORLD

Feel Free
Comfort
and
Healthy
USE
"ROSY"
SANITARY
NAPKINS




"ROSY" Means Security

"ROSY" Helps you in your Troublesome Days

A Product of B. V. Brothers Pharmaceuticals



## ఇండ్ల ప్లాటు అమ్మబడును

నెల్లూరు దర్గామిట్ట ఆంధ్రాబ్యాంకుకు సమీపములో 47 అంకణముల విస్తీర్ణంగలిగి యిరుప్రక్కల రోడ్డువసతి గలదు.

డి. బాబూనాయుడు
పోస్టు మాస్టర్
బుచ్చిరెడ్డిపాళెం






ఇదిగో! క్రొత్త

ప్రెస్టేజ్

ఫోన్: 4212

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి నెల్లూరు

NAGA

# కోళ్లు

## గ్రుడ్లు పెట్టే కోళ్లు జబ్బుపడితే పెంపకందారే నయం చేసుకోడానికి చిన్న చిన్న చిట్కాలు-చేసిచూడండి!

కేంద్ర వ్యవసాయ సమాచారకేంద్రం వారు గ్రుడ్లుపెట్టే కోళ్లు ఆరోగ్యంగా వున్నాయా లేదా అనేదానికి కోళ్ళపెంప కందారు తమకుతాము తెలుసుకొనేవిధంగా కొన్ని చిట్కాలు సూచిస్తున్నారు.

మీ కోళ్ళఫారంలో ప్రతివారం అక్కడక్కడ 10 కోళ్ళను ఏరి తీసుకొని వాటి ఆరోగ్యస్థాయిన్ని నిశితంగా పరిశీలించు; వాటిలో కావలసింది, గరిష్ఠ ఉత్పత్తికి ఏమి చేయవలసింది అవ్వుడు మీకు తెలుస్తుంది. ఈ క్రింది విషయాలను గమనించండి—

కోడిగొంతులో ఎటువంటి దుర్వాసనా లేకుంటే అది ఆరోగ్యంగా వున్నట్లు లెక్క; గొంతులో పరిశీలనవుంటే అది మరిసవుతిని గ్రాసుకున్నదనుకోవాలి. లేదా గొంతు మరింత దుర్వాసన కలిగి వుంటే, అది ఏదో వైరసు వ్యాధికి గురైవుండాలని అర్థం. దానికి ప్రత్యేకమైన వైద్యం ఏమీలేదు; ఆ కోళ్ళను బాగా శుభ్రంచేయాలి; కొత్తగా తయారైన పుష్టికరమైన మేతను వేయాలి. ఈసమయంలో అదనంగా విటమిన్లుకూడా ఇవ్వగలిగితే లాభముంటుంది.

ఒక రెక్కకున్న పెద్ద ఈకలు రెండు లేక ఇంకా ఎక్కువగా రాలిపోయివుంటే ఆకోడి 10 నుండి 20 వారంవరకు తక్కువగా గ్రుడ్లుపెడుతున్నదని గుర్తు. అలా లేకపోతే పెంకుతోకూడిన గ్రుడ్లుకూడా ఎక్కువగా పెడుతున్నదను కోవాలి



ఈకలు మామూలుగా లేకుండా కను రెప్పలు బరువుగా మూతపడినట్లుంటే ఎరుపులవల్ల వస్తున్నమయ్యే విష వాయువు దానికి కారణమని గుర్తించాలి. మొహము ముక్కు వసుపుగా వుగావస్తే

—కొరవ 10 పేజీలో

# తేళ్లు

## మన జిల్లాలో తేళ్లు స్పెషలట! అవికుడితే ప్రాణాంతకమట! తగినమందే లేదట!

తేలు కుడితే పూర్వం ఆస్పత్రికి వెళ్లేవాళ్ళు కాదు; మంత్రించుకుంటే తగ్గిపోయేది. లేదా ఆకో అలమో నూరికో గీరికో పూసేస్తే తగ్గిపోయేది. మంత్రించువాళ్ళు మాంత్రికులు చెప్పేవారు: ఆ మంత్రగాడు తేలు కుట్టినవాడికి మంత్రిస్తూ కుట్టింది సీకు కాదు, ఆ గోడకు అన్నాడంటే కుట్టిన వారి నొప్పి మాయమై, గోడకుంచే నున్న వుపెళ్ళు పూర్తి క్రిందపడేదని చెప్తుండేవారు. పల్లెల్లో తేళ్ళు ఎక్కువ; కుట్టడమూ ఎక్కువ. కాని తేలు కుట్టి ఎన్నడూ ఆస్పత్రికి వచ్చేవారు కాదు; ఎక్కడికక్కడ మంత్రాలతో తగ్గిపోతుండేది.

నెల్లూరు టవునుకూడా అంతే. తేలు మంత్రగాళ్ళు పేరుపడివుండేవారు. కుట్టిందా నేరుగా వారితో ఎవరివద్దకైనా వెళ్లాలి తప్పోయి. మంత్రం తర్వాత నవ్వుతూ ఇంటికివచ్చేవారు. ఈ రచయితకు నెల్లూరులో మూడునాలుగుసార్లు తేలుకుట్టింది. ఒకసారైతే విగ్రహంలో కుట్టింది. న్యాయవాది డి. సి. నారాయణరావు మంత్రించేవారు; అట్లనే మూంగమూరువారివీధిలో వనుకుటాను, రామారావుగారని ఒకరుండేవారు; అవిధంగానే చిన్నబజారు పోలీస్‌స్టేషన్‌లో ఒక కానిస్టేబిల్ వుండేవారు. ఇటువంటివాళ్ళు కృదికక్కడ ఎంతో మందివుండేవారు; మంత్రిస్తే నొప్పి కుట్టినచోటుకు దిగివచ్చేది కొందరికి సులభంగా దిగే; కొందరికి దిగడానికి ఆలస్యమయ్యేది. తేలుమంత్రగాడు లేని గ్రామం వుండేదికాదు.

కాలం మార్పుతో కాలేలు కూడా మంత్రంతో అంతుకేకుండా పోతుండిన తేలు బాధ, ఇప్పుడు ప్రాణాంతకమై కూర్చుంది. మంత్రాలకు చింతకాయలు రాలిస్తే, తేలుకుడితే దిగడంలేదు. దిగకపోవడమేకాదు; విషం గుండెకెక్కుతున్నది, మృత్యుముఖంలోకి తీసుకపోతున్నది; నానాగండరగోళంచేసి, ఎన్ని

> ఎం. పి. లూ,
> ఎం. ఎల్. ఎ. లూ
> పొరాహుషార్!

రోజుల చికిత్సతర్వాతనో ప్రమాదం తప్పిపోతున్నది. నెల్లూరులో అయితే పెద్దాస్పత్రిలో కాని, ప్రయివేటు ఆస్పత్రులలో కాని చేరగలిగితే తేలుబాధితులు ఎంతో మంది వుంటున్నారు. సెలైన్‌తో మొదలు పెట్టి, రక్తపోటును క్రమబద్ధం చేసుకుంటూ, గుండె దెబ్బతినకుండా చూసుకుంటూ అమితం అప్రమత్తంగా డాక్టరు దగ్గరుండి చికిత్స జరగవలసిన అవసరం కలుగుతున్నది.

ఆమధ్య సింధూర నర్సింగ్‌హోంకు తేలుకుట్టిన రోగిని తీసుకొచ్చారు. వారం రోజులు ఇంటెన్సివ్ కేర్‌యూనిట్ వుంచిన

—కొరవ 10 వ పేజీలో

# కరణాలను రాచి రంపాన పెట్టిన కాకినాడ జమాబంది

> సూటియాభయ్యేళ్ళనాటి
> 'జమాబంది దండకం'

> శ్రీ దిగవల్లి వేంకటశివరావు

1886 నాటి కాకినాడ జమాబందీని కన్నులకు కట్టినట్లు వర్ణిస్తూ ఊటుకూరి వాలెన్నకవి 'జమాబంది దండకము' రచించారు. కవి పిఠాపురానికైనది ఏకాలం వాడైనదీ తెలియదుగాని దండకంలోని విషయాలవల్ల ఆయన ఆరువేల నియోగి బ్రాహ్మణుకవి, పిఠాపురంలోని హృంకాయనీ కీర్తి సంకీర్తిస్తూ వ్రాసినందువల్ల పిఠాపురం గ్రామంవాడో లేక ఆవూరి దగ్గరవాడో అని, జమాబందీనిగూర్చి విన్నవాడేగాక ప్రత్యక్షంగా చూచివుంటాడని తెలుస్తుంది.


"శ్రీ మాతా మహాకుక్కుటేశాంక సౌభాగ పీఠస్థితా శాంకరీ రాజరాజేశ్వరీ దేవి హుంకారిణీ పావభావంబుగా మమ్మ ధాష్టీంబునం దావకావాసమౌ పీఠికాపట్టణా ఖండ రాజ్యంబుననా శ్వేతవస్త్రుల్ జమాబంది చేయంగ వందౌ చమత్కారముల్ దండకం చొప్పుగాచెప్పెదనా దివ్యచిత్తంబుననాదెచ్చి నాతప్పులనాగాచి రక్షింపవే గౌరీ పీఠం ప్రమోదంబుగా వందనం బాచరింతునా మహాదేవి" అని మొదలికి తీర్లపీట్ల అప్పటి ఉద్యోగులు, అమీనులు ఇంద్రోత్తుల పేర్లతోసహా జమాబందీగోషాలు, అందుకు కరణాలుపడే అవస్థలు మున్నగు వివరాలతో చమత్కారంగా చక్కగావర్ణించి చివరికి.... కావు కరణాల "తత్పరామర్త్య భాగోద్భవానేక చిత్రవిచిత్ర ప్రథాయుక్త నాళ్ళ ర్యముల్ తెప్పుకొంచుం చిదానందులై యుండికోయమ్మ పీఠమునైనట్టి కుమారి దానయ్యమంగాచి రక్షించమ్మా మహాదేవి తత్వం నమస్తే నమస్తేనమః" అని పూర్తి అవుతుంది.

కవి వర్ణించిన జమాబందీ 1885 మే నెలలో జరిగింది. ఆ జమాబందీ జరిగించిన కలెక్టరు గ్రాంటుదొరపేరు కచేరీ ఉద్యోగులపేర్లు కరణాలపేర్లుకూడా వుదహరించారు. ఈ జమాబందీ వివరాలు కంపెనీ ప్రభుత్వ రికార్డులవల్ల సరిమాత దానికి ఏలుకలుగుతున్నది.

జమాబందీ ప్రారంభంలో కలెక్టరు కచేరీలోనున్న ముగ్గురు ఉద్యోగులపేర్లు శ్రీనివాసయ్య, తిడ్డు లక్ష్మయ్య, వెంకటానంతరాయుడు అనిచెప్పారు. జమాబందీ అంతంలో పెద్దాపురంలో నాలుగురాజాలు జమాబందీ మిగిలించుట గాశ్వేతవస్త్రులు అధికారానికి'తన్నెయుంచాలియుంటేజరిల్లచేసే శస్త్రా ప్రభుత్వానికి ముంగమూరి అన్వయుంచైన లక్ష్మీనృసింహరావుచ్చి పెద్దాపురం ప్రవేశించి యూనాలగు కాలాల కరణాలతో లేచికమ్మని హుకూము కచేరీలోని తిడ్డు లక్ష్మయ్యకు వ్రాయగా వారు వచ్చారని లెక్క. ఆయన పైవలా లేకారని కవి వ్రాశారు.

ఆకాలంలో తూర్పుగోదావరిజిల్లా పశ్చిమగోదావరిజిల్లా కలిపి రాజమహేంద్రవరం జిల్లాఅని వ్యవహరించేవారు. ఆజిల్లాకలెక్టరు కార్యస్థానం కాకినాడలో వుండేది. పిఠాపురం జమీందారీ రాజాగారైన శ్రీ రావువెంకట మహీపతి రావుగారు 1828 పిఠాపురంలో చనిపోగా ఆయన కుమారుడు సూర్యారావుగారు

—కొరవ 10 వ పేజీలో






# ఆ పునాది పగిలిపోయింది - ఈ పునాది పగలనిది!

కాంగ్రెస్ భవనం పునర్నిర్మాణం అసంభవమైంది. పునాదిరాయి శ్రీ జనార్దనరెడ్డి వేశారు. ఆగస్టు 1 వ తేదీ ఉదయం. పగుళ్లబారి, అర్ధాంతరంగా మైలోయి మొండిగోడలతో శిథిలమైపోయిన ప్రాకట్టడం పూర్తిగా నేలమట్టమైపోగా, కొత్తభవనం లేచిపోనుకోవడం మొదలయింది. అది అంతంనుంచి ఆరంభం; పతనంనుంచి ప్రారంభం.

## కాంగ్రెస్ భవన పునర్నిర్మాణం- కాదు- కాంగ్రెస్ పునర్నిర్మాణం

విచిత్రమేమిటంటే, కాంగ్రెస్ అధికారంలో వున్నంతకాలం ఈ శిథిలభవనం కాంగ్రెస్వంగా ఉండిపోక తప్పలేదు. ఇప్పుడు అధికారంలో లేనిసమయంలో- దానికి నవనిర్మాణం జరుగుతోంది. ఈ మూడున్నేళ్లలో ఎందరు నాయకులు, ఎందరు మంత్రులు రాలేదు, పోలేదు; ఎంతమంది కాంగ్రెస్ చెట్టునీడ చెప్పుకొని కాయలమ్ముకోలేదు కానీ వారెవరూ కాంగ్రెస్ భవనంగూర్చి తం పోయినవారేలేరు. కాంగ్రెసువారు ఆశ్చర్యపడితే తప్పులేదు. 'కాంగ్రెస్ యిల్లు' కట్టించాలని ఎవరూ అనుకోలేదు, అది ఇవాళకి ప్రారంభమైంది.

శంకుస్థాపన అన్నదొక లాంఛనమే కావచ్చు; కానీ అదే ఒక్కొక్కసారి ఉత్తేజకరమవుతుంది. అనూహితమైన ఉత్సాహానికి అది నాంది అవుతుంది. కాంగ్రెస్‌భవన శంకుస్థాపనోత్సవం అంత ఉత్తేజకరంగా ఉత్సాహపూరితంగా జరిగింది, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు కాంగ్రెస్ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెసు భవనానికి తొలి పునాదిరాయి జనార్ధనరెడ్డి వేసిన తర్వాత. కాంగ్రెస్ పెద్దలందరిచేత ఒక్కొకరాయి పెట్టించారు.

కాలంచెల్లిపోయిన నేతలు. విరాభిమానంగానిపిస్తున్నా తిరిగి పునర్జన్మ ఎత్తి పదవీ వియోగంలో గతచరిత్రలను చవిచూపించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు సభకు అధ్యక్షతవహించారు; శ్రీ కె. వి. సుబ్బారెడ్డి స్వాగతించారు, కాంగ్రెస్ కురువృద్ధులవదగిన శ్రీ గోపాలరెడ్డిగారు, రేబాలదశరధరామిరెడ్డి బొమ్మా శేషు రెడ్డి కె. యల్. నారాయణరావు తదితరులు కూడా ఒకప్పుడు వేదికెక్కి ప్రసంగించారంటే, అది దర్మసాయ కర్మలా అనిపించిన తర్వాత-తాలూకలు కోయిన తర్వాత-మిగిలిన ఉద్ధమైన కాంగ్రెస్‌వారి వరుసగా అనిపించింది.

బొమ్మా శేషురెడ్డి, కె. ఎల్. నారాయణరావులు కాంగ్రెసు భవనం పుట్టుపూర్వోత్తరాలు చెప్పారు. మొట్టమొదట 1924 లో పొగతోటప్రాంతంలో ఉండలి సూర్యభగవాన్లు అనేలయనవర్ధ కాంగ్రెసు భవనానికి స్థలం సేకరించారు

— కొరవ 8 వ పేజీలో

## ఇది కాంగ్రెస్ ఆశయాలను ప్రతిబింబించే భవనం కావాలి!

### ప్రధాని ఇందిరాగాంధీ ఆకాంక్ష

కాంగ్రెస్ భవన శంకుస్థాపన సందర్భంగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వయంగా జనార్దనరెడ్డిచేత పంపిన సందేశం చూడండి-ఎంత ఉత్తేజకరంగా ఉందో—

"కాంగ్రెస్ మహాసంస్థ త్వరలో శతవార్షికోత్సవం జరుపుకోబోతుంది. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల్లో ఇది ఒక సుదీర్ఘ చరిత్రగల్గిన వ్యవస్థగా ప్రజాసేవలో ఎనలేని సమర్థత సాధించింది, అధికారంలో వున్నా లేకున్నా జాతి సమగ్రతా పరిరక్షణకు దీక్ష, బడుగువర్గం అభ్యున్నతికి కృషిచేయడం ఈ పార్టీ ప్రధాన ధ్యేయం. క్రింది స్థాయిలో పార్టీ ఒక బలవత్తర శక్తిగా రూపొందినప్పుడు

—కొరవ 8 వ పేజీలో

## స్పెషల్ టీచర్ల లబోదిబో!

డిగ్రీలు కలిగికూడా గతిలేక ముష్టి మూడువందల రూపాయల జీతానికి చాకిరీచేస్తున్న స్పెషల్ టీచర్లకు ఆజీతం కూడా క్రమంగారాకపోగా, పేనవినెలవకు ఇచ్చిన జీతాన్ని రికవర్ చేయవలసిందిగా లోకల్‌ఫండ్ ఆడిట్‌వారినుండి ఆత్మకూరు పంచాయితీ సమితికి తాకీదు వచ్చినట్లు తెలుస్తున్నది. నాలుగునెలలుగా జూలై ఆఖరులో కాబోలు. ఈటీచర్లకు జీతాలిచ్చారు; అందులో మండి రూ 400 లు రికవర్ చేస్తే వారేమి తినాలి? ఎట్లాబ్రతకాలి? దీంతో సమితిలోవున్న 75 మంది స్పెషల్ టీచర్లు లబోదిబోమంటున్నారు.

ఇది మా ఆత్మకూరు విలేఖరి పంపిన వార్త. దీనికి నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో వృవీకరణ దొరకలేదు.

ఈ స్పెషల్ టీచర్లకు చాలసమస్యలు వేధిస్తున్నాయి; తక్కువ జీతానికే కాదు. జీతం నెలనెలా అందకపోవడమే కాదు. సింగిల్ టీచర్ స్కూళ్ళలో నియమింపబడవలని వున్నందువల్ల, ఆ స్కూళ్లు దారితెలియని లేపల్లెల్లో వున్నందువల్ల, ముఖ్యంగా స్త్రీ అభ్యర్థులకు గురియవుతున్నారు. స్పెషల్ టీచర్లలో ఎక్కువమంది స్త్రీలు,అందులో అవివాహిత యువతులే ఎక్కువ వారిని మారుమూల పల్లెలకువేస్తే రక్షణ, భద్రత ఎట్లా? ఈ నిబంధనమువరించి స్పెషల్ టీచర్లను ఇతరస్కూళ్లకుకూడా వేసే అవకాశం కల్పించడం అవసరం.

ఏమైనా రికవరీ అనేది నిజమైతే, అది మూలిగే స్పెషల్‌టీచర్లమీద తాటికాయ పడినట్లే అవుతుంది.

○ ○ ○

ఆత్మకూరులోని 7 మందుల షాపులు 27 తేదినుండి మూతబడి, రోగులు దుర వస్థపాలవుతున్నారట.

ప్రభుత్వ ఆస్పత్రి వుండికూడా లేనట్లే; మందులెందుకిగదా? అధికారులుఆస్పత్రిలో ఇద్దరు డాక్టర్లుంటే లేడి డాక్టరును వంగం మారిస్తే; మగడాక్టరు అదివారం సెలవుకు శనివారమే అప్పుడుగా స్వగ్రామం పోతాడట, ఆయనది

### జిల్లా వార్తలు

సూళ్లూరుపేటట: అంతరూనం పోవద్దా మరి!

● ● ●

అన్నిపోర్ల మకతంపోలైతే ఆత్మకూరులో కలకలంపోలేదు. 27 తేది రెడ్డి కులానికి చెందిన యువకుడొకరులో పెనిమాహాలువద్ద గలభాచేసి, నాలుగు వర్గాలుగా, అరుంధతీయులకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారట. దాంతో హరిజనులు,

—కొరవ 8 వ పేజీలో

## శ్రద్ధాంజలి



మాకు మార్గదర్శి, నిష్కళంక ప్రజాసేవకుడు

## దొడ్డవరపు కామాక్షయ్యగారు


పరమపదించి 3-8-84 తేదికి రెండు సంవత్సరాలు నిండింది.

## ద్వితీయ వర్ధంతి

సందర్భములో ఆయన పవిత్రాత్మకు మా శ్రద్ధాంజలులు సమర్పిస్తున్నాము.

డాక్టర్ వి. ప్రకాశరావు-అల్లుడు
డాక్టర్ వి. రాజేశ్వరి-కుమార్తె
రాజేష్, రూపేష్-మనుమలు

బుచ్చిరెడ్డిపాళెం



You Need not go to Olympics

*Los Angeles*
*Olympic Events*

in delightful Colours Through

# Dyanora Colour TV

CT 212 Series Mark I at your Home itself.
Portable sets are also available from ready stocks at

**RAMAKRISHNA ELECTRONICS**
TRUNK ROAD — NELLORE - 524 001 PHONE : 3919

Exclusive dealers for Dyanora Colour and Black & White TVs


After Sales Service Guaranteed.

---


We are Proud to Announce
We Stood State First
In Polar Fan Sales

POLAR

**7** *YEARS GUARANTEE*





AUTHORISED DEALERS

# Ramakrishna Electronics

TRUNK ROAD — NELLORE-524 001 PHONE : 3919

Enjoy Fixing Charges Free in Nellore Town
on the occasion of Third Anniversary 5-8-84

# పార్లమెంటు

(మొదటిపేజీ కొరవ)

ప్రారంభించనం దగ్గరపడుతున్న ఎన్నికలకు మరోకసారి అధికారా అన్నారు. ఈవిధంగా ఇందిరాగాంధీ ప్రతిష్ఠను, ప్రతిపక్షము పార్లమెంటు ఎన్నికలకు ముందెప్పటం ఆగుపిస్తున్నది.

అని అన్నారింకే, వంస్థాగతంగా కూడా ఎన్నికలు ఎదుర్కొనడానికి కాంగ్రెస్ మసంసిద్ధం చేస్తున్న చర్యలు



ఉపరాష్ట్రపతి పదవికి
కాంగ్రెస్ అభ్యర్థి
శ్రీ ఆర్. వెంకటరామన్

కూడా తీసుకోబడుతున్నాయి. గ్రామస్థాయినుంచి జిల్లాస్థాయివరకు కాంగ్రెస్ సంస్థను ప్రజలకు సన్నిహితంచేసే కార్యక్రమం అమలుజరుగుతున్నది. బ్లాక్‌స్థాయిలో కాంగ్రెస్ సమావేశాలు జరుగుతుండడం ఇందులో ఒక భాగమే. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేసిన వక్కాణింపు ఒకదానిలో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నా యని అధ్యక్షుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి స్పష్టంగా పేర్కొన్నట్టు తెలుస్తున్నది. ప్రతిజిల్లా కాంగ్రెస్ కమిటీ సిద్ధంగా ఉండాలని కోరారు. పటిష్ఠంగా పనిచేయాలని రాజశేఖరరెడ్డి ఆ వక్కాణింపులో కోరినట్లు కార్యాలయవర్గాలు తెలిపాయి. పెద్దఎత్తున ఏదీ అవసరమని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇదివరకెన్నడూ ఏ జిల్లాకాంగ్రెస్ సంఘమూ లేదు. కాంగ్రెస్ వాదులుకాని ఈ విధంగా హుషారుగా లేరు. దీన్నిబట్టి పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడ్డాయని నిర్ధారించుకోవచ్చు.

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

ముఖ్యకారణం ఇంటలిజెన్స్‌శాఖ వైఫల్యమేనని పోలీసువర్గంవారు అంటున్నారు.

ఇటువంటి ప్రమాదాలపై ప్రభుత్వానికి ముందే తగుసూచనలు ఇవ్వవలసిన బాధ్యత ఆశాఖది. అయితే ఆశాఖ అధికారి డి. ఐ. జి. అప్పారావు ముఖ్యమంత్రి వ్యక్తిగత సహాయకుడిగా అమెరికా వెళ్ళారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ హోదాగలిగి ఒకశాఖకు అధిపత్యంవహిస్తున్న అధికారి ముఖ్యమంత్రి చికిత్సకోసం అమెరికావెళితే ఆయనవెంట వ్యక్తిగత సహాయకుడిగా వెళ్ళడం అనుచితమని, చట్టవిరుద్ధమని అధికారవర్గంవారు స్పష్టంచేస్తున్నారు.

హైదరాబాద్‌లో, తెలంగాణాలోని కొన్ని పట్టణాలలో జరుగుతున్న మత కల్లోలాలకు, రాయలసీమలో అస్థిరతను సృష్టిస్తున్నశక్తులే కారణమని తె.దే. ప్రధానకార్యదర్శి ఉపేంద్ర ప్రకటించి కాంగ్రెస్(ఐ)కి పరోక్షంగా బాధ్యతను అంటగట్టారు. అయిన ఆ ప్రకటన చేసిన తర్వాత హైదరాబాద్ మతకల్లోలాలకు సంబంధించి మజ్లిస్ శాసన సభ్యులతోపాటు, బి.జె.పి శాసనసభ్యుడు శ్రీ ఇంద్రసేనారెడ్డిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ కల్లోలాలం బి.జె.పి.యే బాధ్యతలని ఉపేంద్ర ప్రకటించకపోవడం, రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని కాంగ్రెస్(ఐ) వర్గాలవారు అంటున్నారు. ఆసిఫ్‌నగర్‌లో బి.జె.పి మజ్లిస్‌ను ఓడించడానికి రిగ్గింగ్ జరపడమేకాక బి.జె.పి పూర్తిగా కాగలించుకున్నందువల్లనే పాతనగరంలో ప్రస్తుతం ఇంత ఉద్రిక్తస్థాయిలో మత కల్లోలాలు జరుగుతున్నాయని ఆ వర్గాలవారు చెప్పారు.

దేవరాయ ఏజెన్సీస్
H.O. పొగతోట, నెల్లూరు ఫోన్: 4343
బ్రాంచి: ట్రంక్‌రోడ్, దర్గామిట్ట
స్టాకిస్ట్
ఏసిసి సిమెంట్

## సూళ్ళూరుపేట గ్రామపంచాయతి
## వేలము ప్రకటన

ఆర్. ఒ. సి. నెం. 82/84. తేది 27-7-84

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారిచే గాని, లేక వారిఅనుమతిపొందిన వారిచేగాని, దిగువ సుదహరింపబడిన వేలములు, తే 16-8-84 దిన బేస్తవారం ఉదయం 11.00 గంటలనుండి సూళ్ళూరుపేట గ్రామపంచాయతీ కార్యాలయమునందు, పంచాయతీ కంపోస్టు వేలము కంపోస్టు యార్డువద్ద సాయంకాలము 4-గంటలనుండి జరుపబడును వేలములో పాల్గొనదలచినవారు ఆయా వేలములకు ఎదురుగా కనుపరచిన ధరావత్తు చెల్లించి, వరియగు సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేయవలయును. వేలములు, ఆమోదించుటకు, నిరాకరించుటకు పంచాయితీకి సర్వహక్కులు గలవు. ఇతరవివరములు పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

వేలముల వివరములు

| వ. నె. | వేలము పేరు | చెల్లింపవలసిన ధరావత్తు |
|---|---|---|
| 1) | సూళ్ళూరుపేట, గ్రామపంచాయితీ శ్రీ కాళంగి రాజగోపాల్ కూరగాయలమార్కెట్టు భవనమునందలి 28 (ఇరవైఎనిమిది) గదులలో వ్యాపారము చేసుకొనుహక్కు వేలము. వేలము కాలపరిమితి, వేలము ఖాయపరచబడిన తేది నుండి మూడు సంవత్సరములు కాలము. ప్రతి గది వేలమునకు చెల్లించవలసిన ధరావత్తు | రూ. 100.00 |
| | గమనిక : ఒక్కొక్క గది విడి విడిగా వేలంవేయబడును. | |
| 2) | చలివేంద్రలకు సంబంధించిన వెదురు తడికలు, గడలు ఇనుప ఐస్కెట్లు, బొంగాళ్ల వగైరా వేలము | 50.00 |
| 3) | కంపోస్టు వేలము, గుట్ట 1-8— | 50.00 |

వి. కృష్ణయ్య
కార్యనిర్వహణాధికారి

# దివ్యస్మృతి

# గడి నరసారెడ్డి



పంచమ వర్ధంతి : 4-8-84

## పంచమ వర్ధంతి

నీ జ్ఞాపకాలను తలచుకొని, నీవులేని ఈ లోకంనుండి నీ ఆత్మశాంతికై చిరకాలము జన్మరాహిత్యముగా నీవ దైవ సన్నిధిన వుండవలెనని అనుక్షణమూ ప్రార్థిస్తూ..

గడి వెంకటసుబ్బారెడ్డి,
సీతారామమ్మ.
తల్లిదండ్రులు

మరియు

బంధు మిత్రులు, అన్నారెడ్డిపాళెం.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, Thipparajuvari Street Nellore (A. P.)